తెలుగు దినపత్రిక


సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 41 | శుక్రవారం 06.11. 2026 | వెల: 2

ఆ సమాధానాలు తట్టుకోలేక పారిపోతారు

రాహుల్‌పై అమిత్‌షా ధ్వజం



ప్రధాని మోదీ బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తోన్న డిమాండ్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తప్పుపట్టారు. రాజకీయ చర్చను వీధుల్లో కాకుండా పార్లమెంట్‌లో పెట్టాలని మంత్రి సవాల్ విసిరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సమాధానాలను రాహుల్ తట్టుకోలేరని ఎద్దేవా చేశారు.

"బాధ్యతాయుతమైన చర్చ జరగాలని మీరు అనుకుంటే.. మీ ఆందోళనల్లో సత్యం, తర్కం ఉంటే.. రండి పార్లమెంట్‌లో చర్చించుకుందాం. ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకుందాం. కానీ, మా సమాధానాలను మీరు తట్టుకోలేరు. ఎప్పటిలాగే పారిపోతారు. పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. బాయ్‌కాట్‌లను రాజకీయ వ్యూహంగా మార్చుకుంది. పార్లమెంట్‌లో కీలకమైన చర్చలను తప్పించుకుంటూ.. గందరగోళం సృష్టించేందుకు వీధుల్లో జనాలను సమీకరించుకుంటున్నారు" అని హరియాణాలో జరిగిన సభలో అమిత్ షా మండిపడ్డారు.

హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో అమిత్‌షా, ఇతర కీలక నేతలంతా 'లోక్‌తంత్ర బచావో, అరాజకతా హఠావో' పేరిట పాదయాత్రలో పాల్గొన్నారు. సర్‌పై చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. "2014లో సర్ ఉందా..? అయినా సరే మీ పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. 2019, 2024లోనూ మీకదే పరిస్థితి. అప్పుడు కూడా సర్ లేదు. వీధుల్లో జనాలను సమీకరించే ప్రయత్నాలను రాహుల్ (కొనసాగిస్తే.. భాజపా నుంచి తగిన సమాధానం వస్తుంది" అని పేర్కొన్నారు.

దేశాన్ని అస్థిరపరిచేందుకు విపక్షాలు విదేశీ శక్తుల సాయం తీసుకుంటున్నాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు రావాలని రాహుల డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. మోదీయే విదేశీ శక్తుల అండతో ప్రధాని పీఠాన్ని కాపాడుకుంటున్నారని విమర్శించారు. లోక్‌సభలో చర్చ అంటారుకానీ తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని ఆరోపించారు.



డిసెంబర్‌లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు హాజరయ్యే అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సదస్సుకు వచ్చే ప్రతి ప్రతినిధికి ప్రత్యేకంగా అనుసంధాన అధికారిని నియమించాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన ఏర్పాట్ల పురోగతిని అధికారులు వివరించారు. వేదికలు, సమావేశ మందిరాలు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, భద్రత, రవాణా, వసతి సౌకర్యాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ప్రతినిధులకు ఇబ్బందులుండొద్దు

హాజరయ్యే ప్రతీ ప్రతినిధికి లైజనింగ్ ఆఫీసర్

- రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, క్లైమేట్ కాంక్లేవ్‌లకు ప్రత్యేక ఏర్పాట్లు
- 15నాటికి ఏర్పాట్ల పూర్తి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్ సూర్యోదయ వార్త

డిసెంబర్‌లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపై రెడ్డి సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో గురువారం సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిని అధికారులు వివరించారు. సమ్మిట్ వేదిక, వివిధ హాల్స్, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. ప్రతినిధులు విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, పాస్‌ల జారీ ప్రక్రియ

మిగతా 2 లో



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు!

- లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోవాలని సీఎం పిలుపు
- 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్న కార్యక్రమం

2

నిర్బంధం నుంచే 24 గంటలు!

- పోలీసులు అరెస్టు నమోదు ఆలస్యం చేసినా గడువు పాడిగించలేరు
- విచారణ, దర్యాప్తు పేరుతో నిర్బంధ సమయాన్ని మినహాయించడానికి వీల్లేదు
- గడువు దాటితే విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- పోలీసుల నిర్బంధంపై మేజిస్ట్రేట్ల పర్యవేక్షణ తప్పనిసరి



పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న క్షణం నుంచే రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు ప్రారంభమవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి గడువును లెక్కించాలన్న వాదనను తిరస్కరించింది.

చెన్నైలో సీఎం విజయ్, జగన్, కేటీఆర్ సందడి



చెన్నైలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో జరిగిన వైయస్ అనిల్ రెడ్డి కుమార్తె శ్రేయ వివాహ వేడుకకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన సతీమణి వైయస్ భారతి హాజరయ్యారు. నూతన వధూవరులు శ్రేయ--ఉజ్వల్‌లను వైయస్ జగన్ దంపతులు ఆశీర్వదించి, హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆనందమయమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకలో తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వైయస్ విజయమ్మతో పాటు పలువురు రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారని వైసీపీ నేతలు తెలిపారు.

బాచుపల్లిలో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్: నగరంలోని బాచుపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో భవనంపై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థిని క్షితిహాసన్ (20) నిజాంపేట్ హిల్ కౌంటీ ముసోరీ టవర్స్ 13వ అంతస్తు నుంచి కిందకు దూకింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. యువతి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. క్షితిహాసన్.. ముసోరి టవర్స్ పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌లో తన తల్లి, సోదరితో కలిసి ఉంటోంది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, విద్యార్థిని మృతికి కుటుంబసభ్యులే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.



భారీగా పెరిగిన బంగారం ధర

ఒక్క రోజే రూ.5వేలు పైకి..

పరిశోధనలకు కేంద్రంగా అంతరిక్షం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: అంతరిక్షం.. పరిశోధనలకు కేంద్రంగా మారిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నో దేశాలు శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపుతు న్నా యని, పదేళ్లలో శాటిలైట్ల సంఖ్య 10 లక్షలకు చేరు కోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాస్మోసర్వ్ కార్యాలయాన్ని దిల్లీ నుంచి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లా డుతూ.. నిరుపయోగ శాటిలైట్లను కక్ష్య నుంచి వెనక్కి తేవడం ముఖ్యమన్నారు. దేశంలో తొలిసారి హైదరాబాద్ కేంద్రంగా ఈ తరహా ప్రయోగం చేపడుతున్నట్లు చెప్పారు. " కాస్మోసర్వ్ కంపెనీ అంతరిక్షం నుంచి వ్యర్థాలు తెచ్చే సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. హైదరా బాద్ కేంద్రంగా ఎన్నో స్పేస్ కంపెనీలు పని చేస్తున్నాయి. వీటికి ప్రోత్సహించేందుకు స్పేస్‌టెక్ పాలసీ తీసుకొస్తాం. ఫ్యూచర్ సిటీలో స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తాం" అన్నారు.





అయ్యప్ప సొసైటీలో సర్వే చేయాలి

రేవంత్ ప్రభుత్వానికి కవిత డెడ్‌లైన్!

సీఎం సోదరుల అండతోనే అనుమతులు ఇస్తున్నారని సంచలన ఆరోపణలు

అయ్యప్ప సొసైటీలో ఇళ్లు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు సూచన

3

నూతన ఎస్సై మధుకర్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు..



మండపేట. ములుగు జిల్లా. నవంబర్ 05- (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా : మంగపేట మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మధుకర్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు రావుల జానకిరావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన పోలీస్ సేవలు అందించాలని కోరారు. నూతన బాధ్యతల్లో ఎస్సై మధుకర్ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజల మనషుని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, ఎర్రం గారి, వీరన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మధు సుధన్ పటేల్, సీనియర్ నాయకులు, రామటెంకి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శులు, బొల్లికొండ సాంబయ్య,నిడదవోలు శ్రీనివాస్, బడే జగన్మోహన్, కార్యదర్శి, కాసార్ల మల్లారెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎంబడి నవీన్, బూత్ అధ్యక్షులు, ఏ లైబోయిన నరేష్, ముల బీమరావు,తోలేం శంకర్, సిహెచ్ భాస్కర్, ఒర్రె రామ క్రిష్ణ , ఏ.,మధు కార్యకర్తలు పాల్గున్నారు..

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..!

- **వెంకటాపురం ఎస్ఐ. కొప్పుల తిరుపతిరావు..**
- **ఆన్ లైన్ వలలో చిక్కుకోవద్దు.. ఓటీపీలు. అనుమానాస్పద లింకులతో జాగ్రత్త..**
- **విద్యార్థులకు సైబర్ భద్రతపై పోలీసులు అవగాహన..**
- **వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రత్యేక కార్యక్రమం..**



వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా. నవంబర్ 05(సూర్యోదయ వార్త)

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం ఎస్సై. కొప్పుల తిరుపతిరావు సూచించారు. ములుగు జిల్లా వెంక టాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాకృక్త దివాస్ సందర్భం గా విద్యార్థులకు సైబర్ నేరాలు. ఆన్ లైన్ షాపింగ్ డిజిటల్ మోసాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొప్పుల తిరుపతిరావు మాట్లాడుతూ – ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ అదే సమయంలో సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ సందేశాలు. అనుమా నాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని యాప్ లను డౌన్లోడ్ చేయవద్దని. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన రహస్య వివరాలు. ఓటిపిలు. ఎవరికి చెప్పకూడదని ఆన్ లైన్ షాపింగ్ చేసే సమయంలో నకిలీ వెబ్ సైట్లు మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యాశకు గురై గుర్తుతెలియని లింకులను తెరవడం వల్ల వ్యక్తిగత సమాచారం. బ్యాంకు ఖాతాలోనే నగదు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు డిజిటల్ భద్రత నియమాలను పాటించాలని తమకు ఎదురయ్యే అనుమానాస్పద ఆన్ లైన్ కార్యకలాపాలకు వెంటనే తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు. లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న నూతన పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని. సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వధీనీ యోగం చేసుకోవాలని ఎస్సై. కొప్పుల తిరుపతిరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు. ఉపాధ్యాయులు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి..!

ములుగు డిఎస్పి. రవీందర్.



ములుగు. నవంబర్ 05(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

డిజిటల్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అధికమవు తున్నాయని ములుగు డీఎస్పి రవీందర్ అన్నారు. గురువారం ములుగు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ. అపరిచిత వ్యక్తుల పోన్ కాల్స్. మెసేజ్ లు. లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. యువత రహదారి నిబంధనలు తప్పనిసరి పాటించాలని కోరారు..

బయో మెడికల్ వ్యర్థాలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సర్వే

ఏటూరునాగారం. ములుగు జిల్లా. నవంబర్ 05

(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 03-11-2026 మరియు 04-11-2026 రెండు రోజుల పాటు " ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ ఉ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్", హైదరాబాద్ సంస్థ వారు కళాశాలకు అప్పగించిన " బయో మెడికల్ వేస్ట్ గ్యాప్ అనాలసిస్ " (బయో మెడికల్ వ్యర్థాల విశ్లేషణ) – హాస్పిటల్లోని సౌకర్యాలపై కళాశాల 20 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే సర్వేను చేపట్టారు. ఈ సర్వేలో భాగంగా ములుగు జిల్లాలోని వివిధ మండలాలలో గల 20 ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్ లకు వెళ్లి హాస్పిటల్లోని వివిధ పరిస్థితులను పరిశీలించి సర్వేను



పూర్తి చేసి సర్వే రిపోర్టులను ఆన్లైన్ లో సంబంధిత సంస్థకు అప్పగించడం జరిగింది. కాలేజీయేట్ ఎడ్యుకేషన్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల ప్రకారం సర్వేను పూర్తిచేసిన విద్యార్థి వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య ప్రశంసించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి



సామాజిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నప్పుడే వారికి సామాజిక పరమైన సమస్యల పై అవగాహన మరియు అనుభవం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, శ్రీకాంత్, రమేష్, సంపత్, శ్రీధర్, జీవ వేణి మరియు విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..

వృత్తి విద్యా ఉపాధ్యాయుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

పల్లె నాగరాజు, టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి..

ఏటూరునాగారం:. నవంబర్ 05-

(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– తెలంగాణ రాష్ట్రలో ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న వృత్తిఉపాధ్యాయుల ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చెయ్యాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు డిమాండ్ చేసారు. గురువారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్స్, జిల్లా పరిషత్ స్కూల్స్, కేజీబీవీలు, గురుకులాలు, సమగ్రశిక్ష పరిధిలో పని చేస్తున్న 1,900 మందికి పైగా పని చేస్తున్న వృత్తి విద్యా ఉపాధ్యాయులు 8నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని



తెలిపారు. అదేవిదంగా ప్రతి నెల ఒకటవ తారీకు నాడే వేతనాలు చెల్లించాలన్నారు. దీనితో పాటు ఉపాధ్యా యులకు 12 నెలల వేతనం చెల్లించాలన్నారు.రెగ్యులర్ మహిళా ఉపాధ్యాయులకు కల్పిస్తున్న విధంగా, వృత్తి విద్యా మహిళా ఉపాధ్యాయులకు కూడా ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వృత్తి విద్యా ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలన్నారు..

గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

- **విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు**
- **టోల్ ఫ్రీ 1800-425-3369...వాట్సాప్ +91 9493368361 ద్వారా సమస్యలు తెలపవచ్చు.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 05 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గిరిజన విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి



ప్రోత్సహించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అనంతరం ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్ల సేవలను మంత్రి ప్రారంభించి, ఆయా నంబర్లతో కూడిన పోస్టర్లను



ఆవిష్కరించారు. గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను 1800-425-3369 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా ం91 9493368361 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి తెలియజేయవచ్చని మంత్రి తెలిపారు. సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, మంత్రి సూచనలకు అనుగుణంగా విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల బాధ్యతలు, మౌలిక సదు పాయాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, ప్రధానో పాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టు భర్తీ ప్రక్రియను నిలుపుదల చేయాలి

- **ఏఎనఎస్ మండల అధ్యక్షులు వాసం నారాయణ.**
- **గిరిజనాభాను పూర్తి స్థాయిలో పరిగణలోకి తీసుకోవాలి..**
- **పెసా గ్రామసభ తీర్మాణాన్ని గౌరవించాలి...**

వెంకటాపురం. నూగూరు. నవంబర్ 05(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కొండాపురం అంగన్వాడీ ఆయా పోస్టు భర్తీ ప్రక్రియను పారదర్శకంగా భర్తీ చేయడం లేదని, 40 శాతం గిరిజనులు ఉంటే గిరిజనులకే కేటాయించాలని నిభందనలు ఉన్నప్పటికీ ఇతరులకు కేటాయించారని స్థానిక గిరిజనులు ఆందోళన చేపట్టినారు. అంగన్వాడీ పరిధిలో ఉన్న గిరిజనుల మొత్తం జనాభాను పరిగణలోకి తీసుకోలేదని, జనగనణ లో అవకతవకలు జరిగినట్లు కొండాపురం గిరిజనులు ఆరోపించారు. ఆయా పోస్ట్ భర్తీ ప్రక్రియ గిరిజనులతో నే చేయాలని పెసా గ్రామసభ తీర్మానం చేసి అధికారులకు ఇచ్చారని కొండాపురం గిరిజనులు తెలిపారు. రేపటి నుండి అంగన్వాడీ ఆయా పోస్టుల ఇంటర్వ్యూ లు ఉండడం తో కొండాపురం గిరిజనులు ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు వాసం



నారాయణ ఆధ్వర్యంలో గురువారం వెంకటాపురం ఎంపీఓ బొగ్గ నారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ చట్టాలకు భంగం వాటిల్లకుండా అధికారులు పని చేయాలనీ అన్నారు. కొండాపురం అంగన్వాడీ పరిధిలో ఉన్న గిరిజనులను మొత్తాన్ని పరిగణలోకి తీసుకోవాలని నారాయణ అన్నారు. ప్రస్తుతం ఆయా పోస్టు భర్తీ ప్రక్రియను నిలుపుదల చేసి నిబంధనలకు లోబడి మళ్ళీ రీ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సోడి నరేష్, సోడి చందర్ రావు, దబ్బ కట్ల శివ, తాటి దినేష్, తాటి రవి, దబ్బ కట్ల శ్రావణి, ముర్రం పల్లవి, ముర్రం కార్తీక్, ముర్రం కన్నమ్మ, ముర్రం కమల, ముర్రం బుచ్చయ్య, ముర్రం నరేంద్ర, ములుగు జిల్లా కన్వీనర్ కుంజా మహేష్. జిల్లా ఉపాధ్యక్షులు. కంతి విజయ్. తదితరులు పాల్గొన్నారు..

ఇంకుడు గుంత పనులు ప్రారంభం

పనులను ప్రారంభించిన బర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్. నల్లే బోయిన ఆదిలక్ష్మి.



నూగూర్ వెంకటాపురం నవంబర్ 05(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో బర్ల గూడెం గ్రామ పంచాయతీ జెల్ల కాలనీ గ్రామం లో గురువారం ఉదయం ఇంకుడు గుంత పనులు సర్పంచ్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మండల ఎంపిడివో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మౌనిక, వార్డు మెంబర్ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

- **బెస్తగూడెం గ్రామంలో 30 లీటర్ల గుడుంబా స్వాధీనం,**
- **500 లీటర్ల జాగరీ వాష్ ధ్వంసం..**



వెంకటాపురం. నూగూరు. నవంబర్ 05(సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో గురువారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీల్లో భాగంగా అక్రమంగా తయారు చేస్తున్న 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 500 లీటర్ల జాగరీ వాష్‌ను ధ్వంసం చేశాము. గుడుంబా తయారీకి పాల్పడిన ముగ్గురు నిందితులపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా లేదా సరఫరా చేసినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.అదేవిధంగా, సరైన ధ్రువపత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లను అదుపులోకి తీసుకొని, వాటికి జరిమానాలు విధించి మరియు కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం తిరిగి అప్పగించాము. గ్రామాల్లో అక్రమ కార్యకలాపాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలియజేయడం జరిగింది.ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొనడం జరిగింది.

ఉద్యమకారుడి చావుకైనా కరగని ప్రభుత్వం..

- **నివాళికెళ్తే అరెస్టులా?**
- **గోవింద నాయక్ ధ్వజం**





ములుగు,నవంబర్05 (సూర్యోదయ వార్త)

– :ములుగు జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారులను అరెస్టు చేయడం హేయమైన చర్య దీన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం.ములుగు జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పోరిక గోవింద నాయక్ మండిపడ్డారు.జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన లక్ష్మణ్ గౌడ్,ఉద్యమమే ఊపిరిగా బతికి, చివరకు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు.ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న ఉద్యమకారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం? నివాళులర్పించే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు.ఆరు గ్యారంటీల్లో ఉద్యమకారులకు 250 గజాల స్థలం,నెలకు రూ.25వేల పింఛన్, హెల్త్ కార్డు,బస్ పాస్ ఇస్తానని చెప్పి ఓట్లు దండుకుని, ఇవాళ అదే ఉద్యమకారులను అక్రమ అరెస్టులతో బాధపెడుతున్నారని, ఇది క్షమించరాని ద్రోహమని ధ్వజమెత్తారు.ములుగు జిల్లాలోని మంగపేట,తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట, వెంకటాపూర్ మండలాల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు, జిల్లా, గ్రామ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య,గాదె శ్రీనివాస చారి, మెడదుల వెంకన్న, లాఖవత్ చందూలాల్,అకినపల్లి రమేష్, భానోత్ గోపీచంద్,పత్తి గోపాల్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి బైండోవర్ చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారులపై పెట్టిన బైండోవర్ ను వెంటనే ఎత్తివేయాలని, హామీలు నెరవేర్చకపోతే ఎమ్మెల్యేలను, మంత్రులను రోడ్ల మీద తిరగకుండా అడ్డుకుంటామని గోవింద నాయక్ హెచ్చరించారు..

ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

- **పట్టుదలతో చదివి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాలి.**
- **నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





ఏటూరు నాగారం. నవంబర్ 05- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం ఏటూరునాగారం కేంద్రంలోని ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణను మంత్రి పరిశీలించారు. అభ్యర్థులతో నేరుగా మాట్లాడి శిక్షణ, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లాకు మరిన్ని పోస్టులు కేటాయించాలని ముఖ్యమంత్రితో మాట్లాడామని, అదనపు పోస్టుల కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లా యువతకు శిక్షణ అందించేందుకు కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓతో చర్చించి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభ్యర్థులకు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విశ్వ అకాడమీ ద్వారా కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోటీ రోజురోజుకూ పెరుగుతున్నందున వచ్చే అవకాశంలో ప్రయత్నిద్దామనే ఆలోచనకు తావివ్వకుండా, ఈసారి పరీక్షల్లోనే విజయం సాధించాలనే పట్టుదలతో చదవాలని మంత్రి సూచించారు. కుటుంబ సమస్యలు, ఇతర ఇబ్బందులను ఈ రెండు, మూడు నెలలు పక్కనపెట్టి శిక్షణ, పరీక్షల సన్నద్ధతపైనే దృష్టి సారించాలని తెలిపారు. వసతి సౌకర్యాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రయాణ సమయం ఆదా అవుతుందని, ఆ సమయాన్ని చదువుకు కేటాయించాలని సూచించారు. కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు శారీరక దారుఢ్యం, మానసిక సామర్థ్యం రెండూ అవసరమని, శిక్షకులు అందిస్తున్న శిక్షణను శ్రద్ధగా అనుసరించాలని పేర్కొన్నారు. శిక్షణలో ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు తెలిపారు.పరీక్షల్లో ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి, ఇచ్చిన సమాధానాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించాలని మంత్రి సూచించారు. బహుళైచ్ఛిక ప్రశ్నల్లో సమాధానాలు ఒకేలా అనిపించే అవకాశం ఉన్నందున అయోమయానికి గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. తొలిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మరింత జాగ్రత్తగా పరీక్షలు రాయాలని సూచించారు. గతంలో పరీక్షలు రాసిన అభ్యర్థులు తాము చేసిన పొరపాట్లను గుర్తించి, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని తెలిపారు.అభ్యర్థులు బృంద చర్చలు నిర్వహించుకొని, ఒకరికొకరు తెలిసిన విషయాలను పంచుకోవాలని మంత్రి సూచించారు. పరస్పర చర్చల ద్వారా అవగాహన పెరుగుతుందని, చదివిన అంశాలు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ దినపత్రిక చదవాలని అభ్యర్థులకు సూచిస్తూ, సమకాలీన అంశాలపైనా అవగాహన కల్పించాలని శిక్షకులకు తెలిపారు. తమకు అన్నీ తెలుసనే భావనకు తావివ్వకుండా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగం సాధించిన తర్వాత ఉన్నత పోస్టుల కోసం కూడా ప్రయత్నించాలని సూచించారు. సమస్యలు శాశ్వతం కావని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను, కుటుంబాల ఆశలను నెరవేర్చాలని కోరారు. అభ్యర్థులందరూ పోలీసు యూనిఫాం ధరించి, తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువత నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం పెంచుకొని, సొంతంగా ఉపాధి పొందే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. శిక్షణను శ్రద్ధగా పూర్తి చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, జేడీఎం కొండలరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

నవంబర్ 21న సారపాక తాళ్లగొమ్ములో టీజేఎంయూ ద్వితీయ మహాసభ

- **ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలి**
- **టీజేఎంయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్**



పినపాక / భద్రాచలం. నవంబర్ 05 (సూర్యోదయ వార్త న్యూస్)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం కలం పట్టి పోరాడే జర్నలిస్టులు నేడు తమ హక్కులు, వృత్తి భద్రత, సంక్షేమం కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నవంబర్ 21న ఉదయం 10 గంటలకు బూర్గంపాడు మండలం సారపాక, తాళ్లగొమ్ముూరు ఫంక్షన్ హాల్‌లో పినపాక, భద్రాచలం నియోజకవర్గాల టీజేఎంయూ ద్వితీయ మహాసభను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభకు టీజేఎంయూ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అవకాశాలు లేక.. రక్షణ కరువాయే..

సమాజ రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు నేడు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య రక్షణ, సంక్షేమ అవకాశాలు కరువయ్యాయని ప్రవీణ్ అన్నారు. సొంత ఇళ్లు లేక ఎంతోమంది పాత్రికేయులు అద్దె గృహాల్లోనే జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తా సేకరణలో ప్రాణాలకు తెగించి పనిచేసే విలేకరులపై బెదిరింపులు, అక్రమ కేసులు ఎదురవడం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణ, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

భేదాలు వీడి.. ఏకతాటిపైకి రండి :

రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి వర్కింగ్ జర్నలిస్టులంతా తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని సామల ప్రవీణ్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు, పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఐక్య పోరాటమే మార్గమని పేర్కొన్నారు. ఈ నెల 21న నిర్వహించే ద్వితీయ మహాసభ జర్నలిస్టుల హక్కుల సాధనకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.

మహాసభను విజయవంతం చేయాలి : పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులు ఈ మహాసభకు ఆహ్వానితులేనని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ జిల్లా కమిటీ ముఖ్య నాయకులు సందీప్, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు నూనె హనుమంతరావు, పినపాక నియోజకవర్గ అధ్యక్షులు కే. రవి, ఆర్గనైజింగ్ నాయకులు కేశవరాజు, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జీ. రామలక్ష్మణ్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ, ఎం. రాజేష్, టీ.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, టీ. రమణ, మాజీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రామలింగేశ్వరరావు, కే. దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులు మంజూరు చేయాలని వినతి..





వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 05(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో గురువారం టీజీజేఏసీ వాజేడు మండల అధ్యక్షులు శ్రీ పోరిక స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో వాజేడు మండల తహసిల్దార్ మరియు డిప్యూటీ తహసిల్దార్ కు వేసవి సెలవులలో సెంసస్ ఫేస్ -1 డ్యూటీ చేసినందుకుగాను వాజేడు మండలంలోని ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేసే విషయమై వినతి పత్రం సమర్పించనైనది. ఈ కార్యక్రమంలో వాజేడు మండలంలో ఉన్న అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఉపాధ్యాయులు పోరిక రామన్న నాయక్ , సిండే రాజేష్ , కరుటూరి సతీష్ కుమార్ , చింత మనోజ్ , రంగు ఆనంద్ , జె.వాస్య తదితరులు పాల్గొనడం జరిగింది..

లేగా దూడలకు రోగ నిరోధక టీకాలు..

- **మూగజీవాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ..**
- **లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్. మొగిలిపల్లి రవీందర్..**



తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 05 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయితీ పరిదిలో సర్పంచ్ మొగిలి పెల్లి రవీందర్ ఆధ్వర్యంలో గురువారం లింగాలలో 6 నెలల లేగా దూడలకు రోగనిరోదిక టీకాలు వేయడం జరిగింది. వెటర్నరీ అసిస్టెంట్ రాజు సర్పంచ్ తో కలిసి టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ . మొగిలిపల్లి రవీందర్ మాట్లాడుతూ. పశువులకు రోగ నిరోధక శక్తి టీకాలు ఎంతో అవసరమని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు తమకు ఉన్న పశువులకు టీకాలు తప్పనిసరి వేయించాలని పశువుల ఆరోగ్యంపై దృష్టి సాధించాలన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడెమ్ రాజేష్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పూణెం సుధాకర్. ఈ కె మల్లేష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
సూర్యోదయ వార్త
ప్రతి అక్షరం ప్రజల కోసం...

108 అంబులెన్స్ లోనే మహిళకు ప్రసవం..



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 05- (సూర్యోదయ వార్త)

– ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మాపురానికి చెందిన పున్నేం లక్ష్మికి బుధవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. నొప్పులు తీవ్రం కావడంతో ఆసుపత్రికి తరలించడం సాధ్యం కాలేదు. దీంతో ఈఎంటి ఎడ్ల నరేష్ వెంటనే స్పందించి ఆంబులెన్స్ లోనే సురక్షితంగా ప్రసవం చేశారు. లక్ష్మి మగ బిడ్డను జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డను మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు..

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను రికవరీ చేసిన పోలీసులు

బాధితుడికి మొబైల్ ను అందజేసిన ఎస్సై. మధుకర్...



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 05 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలానికి చెందిన వేమా సమ్మారావు తన సెల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి రికవరీ చేశారు. గురువారం మంగపేట పోలీస్ స్టేషన్ లో ఎస్సై మధుకర్ ఆ మొబైల్ ను బాధి తుడికి అందజేశారు. సకాలంలో స్పందించి ఫోన్ ను తిరిగి అందించిన పోలీసులకు సమ్మారావు కృతజ్ఞతలు తెలిపారు.

మంగపేట మండలానికి చేరుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు.



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 05 (సూర్యోదయ వార్త)

ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు బచావో -- దేశ్ బచావో, ఛలో ఢిల్లీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ తో కలిసి మంగపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....బిఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటానికి తమ సంఘీభావం తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు మంగపేట మండలానికి గురువారం చేరుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రయాణం ఆద్యంతం ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ, నాయకులందరినీ క్షేమంగా గమ్యస్థానానికి చేర్చిన డ్రైవర్లను అభినందించారు.....బిఢిల్లీకి హాజరైన వారిలో మంగపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు . బాడిషా ఆదినారాయణ. యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిల్వాటి నరేష్, ఐ ఎన్ టి సి యు మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కబ్బాక లక్ష్మణ్. మంగపేట యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్య కుమార్, కోమటిపల్లి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బూర్గుల సతీష్ పాల్గొన్నారు.

మంజునాథపురంలో తొలగనున్న చీకట్లు...

ములుగు. నవంబర్ 05- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు మున్సిపాలిటీ పరిధిలోనే 9వ వార్డు మంజునాథ పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 విద్యుత్ స్తంభాల్లో 11 స్తంభాలకు అధికారులు బల్బులు అమర్చారు. వార్డు సభ్యుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ ఏఈ స్తంభాలు ఏర్పాటు చేయగా మిగిలిన 5 స్తంభాలకు కూడా త్వరలో లైట్లు అమర్చనున్నట్లు తెలిపారు. దీంతో కాలనీలో విద్యుత్ వెలుగులు సౌకర్యం మెరుగు పడనుంది...

ఉద్యమం కోసం సింగరేణి ఉద్యోగాని వదిలేసాడు త్యాగధనుడు గుగులోత్ ధర్మా

- **గుగులోత్ ధర్మా 3వ వర్ధంతి సభలోసిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**
- **గుగులోత్ ధర్మా స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ**

సుజాతనగర్ సూర్యోదయ వార్త నవంబర్ 5 :

సుజాత నగర్ మున్సిపాలిటీ పరిధిలో మంగపేట ప్రాంతలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మ సభ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గుగులోత్ ధర్మా విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నాయకులు కంగాల బుచ్చయ్య, పర్సా సత్యనారాయణ ,మంచికంటి రామకృష్ణరావు ,ఏలూరు లక్ష్మీనారాయణ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమం లోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారని ఇంటర్మీడియట్ చదువుకొని సింగరేణిలో ఉద్యోగం వచ్చిన ఉద్యోగాన్ని కాదని ఉద్యమం కోసం ఉద్యోగాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు గుగులోత్ ధర్మా ని ఇల్లెందు సిపిఎం డివిజన్ కార్యదర్శిగా గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే గిరిజన ఉద్యమాన్ని నిర్మించినటువంటి గిరిజన నేతగా 1983లో ఇల్లెందు ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని 1995లో జూలూరుపాడు జడ్పిటిసిగా గెలుపొంది ప్రజాసేవ చేసినారని 1999 లో ఎంపీగా పోటీ చేసి రెండు లక్షల ఓట్లు సాధించినారని 2006లో 500 కలిగినటువంటి జనాభా ఉన్న తండాలను గ్రామపంచాయతీ చేయాలని కోరుతూ పాదయాత్ర 2000 కిలోమీటర్లు పాదయాత్ర ఉమ్మడి



ఖమ్మం జిల్లాలో చేసినారని తన గ్రామంలో పేదలు పడుతున్న కష్టాలు చూసి వారి సొంత ఆరు ఎకరాల భూమిని సుమారు 300 మంది పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి గొప్ప త్యాగమూర్తి గుగులోత్ ధర్మా ఆయన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలను లక్షణాలను కొనసాగించడమే మన ముందున్నటువంటి కర్తవ్యం అని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ గుగులోత్ ధర్మ నాతో అనుబంధం 40స,, అనుబంధం ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో టింబర్ ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులను సమీకరించి వారికి 150 మందికి సింగరేణి ఉద్యోగాలు ఇప్పించినటువంటి నాయకుడు పోరాటము గల నాయకుడు గుగులోత్ ధర్మా సేవలను కొనియాడారు. తండాలని గ్రామపంచాయతీలుగా చేయాలని చేసిన ఉద్యమంలో గుగులోత్ ధర్మా తో నా చిన్న వయసులోనే తన నా రాజకీయ గురువు అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన ఉద్యమంలో ఉగ్గుపాలతో నాకు రాజకీయ ఓనమాలు నేర్పినటువంటి వ్యక్తి ధర్మా గారిని ఆయన ఆశయాలను లక్ష్యాలను కొనసాగించడం మన ముందు కర్తవ్యం ఆయన ఈ సందర్భంగా తన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గుగులోత్ ధర్మా సోదరులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ కున్సోత్ ధర్మ ,గుగులోత్ ధర్మా స్ఫూర్తితో కాసాని అయిలయ్య స్ఫూర్తితో నేను రాజకీయాల్లోకి వచ్చారని సోదరుడైనటువంటి భూలో ధర్మ చిన్న వయసులోనే నాకంటే ఐదు సంవత్సరాలు పెద్దాయన సోదర సమానుడుగా స్వీకరిస్తూ ఆయన ఈ రెండు గ్రామాలకు కరెంటు తేవటంలోనూ స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని ఆయన ఆశయాలను కొనసాగించడం మన ముందున్న కర్తవ్యం అన్నారు. విజయభాయి మాట్లాడుతూ నాన్న నేర్పిన క్రమశిక్షణతోనే ఈరోజు రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగాను అని ఆయన క్రమశిక్షణను గుర్తు చేస్తూ మా నాన్నగారు చిన్న వయసులోనే గ్రామాలని కలే తిరుగుతూ రాష్ట్రంలోని రాష్ట్ర నేతగా ఎదగటం ఆయన నేర్పిన క్రమశిక్షణ ఈ స్థాయి కి నేను ఎదగడానికి కారణమని అని ఆయన సేవలో కొనియాడారు.ధర్మ కుమారుడు రవి కిరణ్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాసు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అమర్ సింగ్, నాయకులు పాల్గొని వారి సోదరులు గుగులోత్ భీమారావు, గుగులోత్ బాబురావు తదితరులు పూల దండలు వేసి ధర్మా సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి తులసి రామ్, లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి వాకుండోత్ కొబల్,సిపిఎం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు,బచ్చలికూర శ్రీనివాస్, గండమాల భాస్కర్, కొండె కృష్ణ,మండల కమిటీ సభ్యులు గుగులోత్ జగన్, బాలు,వెంకటేశ్వర్లు, భూక్యా శంకర్ నల్లగొపు పుల్లయ్య, సోలం నాగరత్నమ్మ పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు..

ఏటూరు నాగారం. నవంబర్ 05- (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చిన్న బోయినపల్లి పంచాయతీ పరిధి హనుమాన్ నగర్ కు చెందిన అనంత పాల్ (18) అదృశ్యమయ్యాడు. గత నెల 27 న ఏటూరు నాగారం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన యువకుడు తిరిగి రాలేదని తండ్రి ఏసు తెలిపారు. బంధువులు. పరిసర గ్రామాల్లో. వెతికిన ఆచూకీ లభించలేదన్నారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.



అధిక వడ్డీల పేరుతో అందినకాడికి దోపిడీ..



అక్రమ అధిక వడ్డీలతో బాధితులకు నరకాన్ని చూపిస్తున్న ఖతర్నాక్ గ్యాంగ్ ను మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ఎల్బీనగర్ ఎస్ఓటీ, ఎల్బీనగర్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎల్బీనగర్ లోని మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ క్యాంపు కార్యాలయంలో సీపీ సుమతి, ఎల్బీ నగర్ డీసీపీ అనూరాధ, ఎస్ఓటీ డీసీపీ మనోహర్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఓ సీనియర్ మహిళ డాక్టర్ క్యాన్సర్ రోగాన్ని ముందస్తుగా గుర్తించే ఏఐ తో కూడిన యంత్రాన్ని కొనుగోలు చేసేందుకు డబ్బులు అవసరం ఉండడంతో ఆమె తెలిసిన వారిని సంప్రదించారు. వారు వడ్డీలకు ఇచ్చే ఈ ముఠాను పరిచయం చేశారు. డాక్టర్ తనకు 30 లక్షలు కావాలని అడగడంతో వడ్డీ వ్యాపారులు మేము 2 నుంచి 3 శాతం వడ్డీకి మీరు అడిగిన రుణం ఇప్పిస్తామని నమ్మించారు. ముందుగా మీరు మేము చెల్లించే 5 లక్షల రూపాయాలను వారం రోజులలో చెల్లిస్తే మిగతా డబ్బును ఏర్పాటు చేస్తామని చెప్పుతు దాదాపు ఇచ్చిన ఐదు లక్షలకు ఈ ముఠా దాదాపు 15 లక్షల వరకు వసూలు చేసింది. దీనికి గ్యారంటీగా డాక్టర్ కు సంబంధించిన స్కోడా, ఇన్నోవా కారులను వారి వద్ద పెట్టుకున్నారు. మొత్తం 30 లక్షల రూపాయాలకు ప్రామిసరీ నోట్లు, బ్లాంక్ చెక్కులు, ఇతర పత్రాలను పెట్టుకుని మహిళా డాక్టర్ ను భయాందోళనకు గురి చేశారు. ఈ మోసం పై డాక్టర్ ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పుడు రంగంలోకి దిగిన ఎస్ఓటీ పోలీసులు అక్టోబరు 25 వ తేదీన కందాల శివ, ఇంద్రమ్మ, స్వప్నలను అరెస్టు చేసి జైలుకు పంపారు. గురువారం కుంభం నాగమ్మ, కందాల గంగమ్మ, కందాల మంగమ్మ, అడుల్ల అనూష లను అరెస్టు చేశారు. పోలీసుల విచారణలో ఈ ముఠా అక్రమ అధిక వడ్డీ భాగోతంలో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠా అధిక వడ్డీతో పాటు, భారీ రుణాలను ఇప్పిస్తామని మోసం చేసేందుకు ఓ నెట్ వర్క్ ను ఏర్పాటు చేసుకుంది. తమ నెట్ వర్క్ లోని సభ్యులు అత్యవసరంగా డబ్బులు అవసరము ఉన్నవారిని, మహిళలు, సీనియర్ సిటిజన్ లు, వ్యాపారులు, ప్రైవేటు ఉద్యోగులను టార్గెట్ చేస్తారు. ఈ ముఠా అక్రమ వడ్డీని వారం రోజులకు ఫిక్స్ చేసి ఆరు నెలల నుంచి ఏడాది వరకు ముందస్తు వడ్డీని కట్ చేసుకుని అప్పును ఇస్తుంది. దీని కోసం ఈ ముఠా ముందుగా ప్రామిసరి నోట్లు, ఖాళీ చెక్కులు, వాహనాలు, ఇతర పత్రాలను షూరిటీగా పెట్టుకుంటుంది. వారం తర్వాత డబ్బుల గురించి వేధింపులను ప్రారంభిస్తుంది. ఇలా బాధితుడిని వేధిస్తూ అధిక వడ్డీలను బలవంతంగా వసూలు చేస్తారు. మరికొన్ని సందర్భాల్లో భారీగా రుణం అడిగిన వారికి ముందుగా అందులో కొంత డబ్బులు ఇచ్చి మీరు మేము ఇచ్చిన నగదును వారంలోగా చెల్లిస్తే మీరు అడిగిన మొత్తం నగదును ఇస్తామని మభ్యపెట్టి సతాయిస్తారు. ముందగానే బాధితుల నుంచి మొత్తం నగదుకు ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, వాహనాలు, భూ పత్రాలను తీసుకుంటారు. మొత్తం ఇవ్వకుండానే మీరు మా దగ్గర మొత్తం డబ్బు తీసుకున్నారని భయపెట్టిస్తారు, వేధిస్తారు, మాతో అసభ్యంగా వ్యవహరించాని, అట్రాసిటీ కేసులు పెడతామని హెచ్చరిస్తూ బలవంతపు వసూల్లకు దిగుతారు. మరికొన్ని సందర్భాల్లో ఇంటి ముందే కూర్చోని వంట చేస్తారు. ఇంకా కొన్ని సందర్భాల్లో ఇంట్లోకి దూరి గలీజు పనులు చేస్తారని తేలింది.



వెంకటాపూర్‌లో నేడు మంత్రి సీతక్క పర్యటన..

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

వెంకటాపూర్. ములుగు జిల్లా. నవంబర్ 05
(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో శుక్రవారం మంత్రి సీతక్క పర్యటించనున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు పాలంపేట లోనే రామప్ప రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం నారాయణగిరి పల్లి. వెలుతుర్లపల్లి. రామానుజాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి. పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు..

గంజాయి తరలిస్తూ యువకుడు అరెస్టు...



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 05
(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారంలో గంజాయి తరలిస్తున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు... ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం రొయ్యలు కు చెందిన ఓ యువకుడు చెక్ పోస్ట్ సమీపంలో ఆటో దిగి పోలీసులను చూసి పారిపోతుండగా. పట్టుకొని అతని వద్దనున్న బ్యాగులో 360 గ్రాముల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి కి అలవాటు పడి . సులభంగా డబ్బు సంపాదించేందుకు దీనిని విక్రయిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.